జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 26 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 6

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు . సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫిరెన్స్ లో కలెక్టర్ మాట్లాడారు . జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో ని హాస్టల్స్ ను

మిగతా 2 లో...




- జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు : మంత్రి తుమ్మల
- నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించండి : ఎమ్మెల్యే కూనంనేని
- కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల



# భద్రాద్రిని ధనిక జిల్లాగా... తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

2 లో..

## వైభవంగా కార్తీక వనభోజనాలు

కొత్తగూడెం కమ్మ సేవ సమితి కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా పాలుగోన్నారు.







**కొత్తగూడెం, నవంబర్25, ప్రజాజ్యోతి :**

కొత్తగూడెం కమ్మ సేవ సమితి కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. వనబోజనాల కార్యక్రమాన్ని కమ్మకులస్థులు సోమవారం కొత్తగూడెం ఫారెస్ట్ సెంట్రల్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్ టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు కుల పెద్దలు నీవాలులు అర్పించారు. ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహభావాలకు కార్తీకమాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని తుమ్మల నాగేశ్వరావు అన్నారు.వనభోజన మహోత్సవాల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ముందుగా ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ, జిల్లా వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు

మిగతా 6 లో...

## ఆశ్రమ, గురుకులాల్లో విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ద చూపాలి

### -గిరిజన దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్



2 లో...

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిరం తరం పర్యవేక్షించాలన్నారు . అధికారులందరూ తమ పరిధిలో ని హాస్టల్స్ ను వ్యక్తిగతం గా వెళ్లి పరిశీలిం చి, హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితలు , ఉన్న సమస్యల పై ఫోటోలతో కూ డిన నివేదిక అందించాలన్నారు . హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటికి అప్పుడు పరీక్షించి రిజిస్టర్లలో సంతకం చేయాలన్నారు . హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు . హాస్టల్స్ లోని స్టోర్ రూంలలో పరిశుభ్రత పాటించాలన్నారు . హాస్టల్స్ లోని వంటగదులలో పరిశుభ్రత పాటించాలన్నారు . హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూంలో భద్రపరచాలన్నారు . ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించా లని ఆయన అన్నారు . ప ఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని, విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించేవిధంగా చూడాలన్నారు . విద్యార్థులు తమే తమ ప్లేట్లను శుభ్ర పరచు కోకుండా , హాస్టల్ లో వర్క ర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్రపరిచేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు . హాస్టల్స్ ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపల్స్ , విద్యార్థుల భోజనం విషయం లో బాధ్య తలు తీసుకోవాలని, ఆహారంలో ఎలాంటి పొరపాట్లు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . హాస్టల్స్ లలో సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి, అవి ఎన్ని పనిచేస్తున్నాయి, కొత్తగా ఇంకా ఎన్ని కావాలి అనే నివేదికను తమకు అందించాలన్నారు . అదేవిధంగా బాలికల హాస్టల్స్ లో మరుగు దొడ్ల సదుపాయాల గురించి తమకు తెలియచేయాలన్నారు . అనంతరం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టాల్సిన పనులపై జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఎనర్జీఎస్ఎం సిసి, డిసిసి పనుల ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు , ప్రజాప్రతినిధులు , అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు . ఉదయం 11 గంటలకు అధికా రు లం దరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ కింద కార్యక్రమాలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు . ఇంటింటి కుటుంబ సర్వే , డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఒక్క గృహం కూ డా వదలకుండా 100శాతం సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణెమ్మ , వివిధ శాఖల అధికా రు లు పాల్గొన్నారు .

## ఆశ్రమ, గురుకులాల్లో విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**భద్రాచలం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):** గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ వారిని ఇండ్లకు పంపకుండా విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచించారు. సోమవారం ఐటీడీఏలో గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు తీసుకువచ్చిన అర్జీలను పీవో రాహుల్ స్వీకరించి తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే నిరుపేద గిరిజన కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే ఐటీడీఏ లక్ష్యమన్నారు. ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థికసాయం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్లో వచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , ఎస్టీసీ ఎస్ఏసీ రవీంద్రనాథ్, డీడీ మణెమ్మ, ఆర్సీవో నాగార్జునరావు, ఏవో సున్నం రాంబాబు, ఎస్వీ భాస్కరన్, ఉద్యానవన అధికారి ఉదయ్కుమార్, ఏపీవో పవర్ మునీర్పాషా, డీటీ ఆర్ ఓ యఫ్ ఆర్ లక్షి నారాయణ, ఏటీడీవో అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, విజయలక్షి , బాలు, భద్రమ్మ, స్వాతి, వెంకటేశ్వర్లు, జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం




**చుంచుపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటనలో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. సభ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రివర్గ సంపూర్ణ సహకారం అందిస్తోందని, ప్రజల దీర్ఘకాలిక సమస్యలతో పాటు ఎన్ఎండిసి, మైనింగ్ యూనివర్సిటీ, కేటీపీఎస్ విద్యుత్ ప్లాంట్ వంటి ఏర్పాటు అంశాలను ప్రభుత్వం ముందు ఉంచానని జిల్లా కేంద్రం అభివృద్ధి సాధించేందుకు మరింత దోహద పడుతుందని, ప్రభుత్వం ప్రేత్యేక ద్రుష్టి సారించి సహకారం అందించాలని కోరారు. ప్రతిపాదనలో ఉన్న అభివృద్ధి పనులకు సత్వరమే నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు, అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నిచర్, మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు.గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్ పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని,మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్ కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చుతే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్ ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్,ఐటీసీ, హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని,గోదావరిని నౌకాయానికి ఉపయోగించుకున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ.400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెంను తప్పకుండా కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండలం మహిళా కమిటీ ఎన్నిక

*భద్రాచలం టౌన్, నవంబర్ 25(ప్రజాజ్యోతి )*



భద్రాచలం పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీలో భద్రాచలం మండలం అధ్యక్షులుగా గుండె సుహాసిని మాదిగ,అధికార ప్రతినిధి వల్లిపాక సునీత మాదిగ,ఉపాధ్యక్షులుగా చింతభవాని మాదిగ,ప్రచార కార్యాదికారిగా వల్లే పాక జ్యోతి మాదిగ,కోశాధికారీగా మంద నవీన మాదిగ,ప్రచార కార్యదర్శి మంద కుమారి మాదిగ,గౌరవ సలహాదారులుగా :వేల్పుల సూర్యవాణి జిల్లా అధ్యక్షురాలు ఎంఎస్పి పార్టీ తెల్లం సమ్మక్క జిల్లా అధికార ప్రతినిధిగా మొత్తం 10 మందితో ఒక కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ నిర్మాణం లో ఈసంపల్లి కృష్ణ మాదిగ సభ అధ్యక్షులుగా ఉండి కమిటీ ని ప్రకటించరు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు బోయజగన్నాధం మాదిగ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ. ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు దెపంగి రామయ్య మాదిగ .ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ,సీనియర్ నాయకులు రావుల పల్లి ఈశ్వరయ్య మాదిగ,వొంగూరి రామూర్తి మాదిగ,చింతల మోహన రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కె ఓ సి. రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

### ఐ ఎఫ్ టి యు డిమాండ్

*టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి :*

కే ఓ సి నుండి ఇల్లందు నవభారత్ బిపిఎల్ కొత్తగూడెం ఇతర ప్రాంతాలకు బొగ్గు సరఫరా చేస్తున్న బొగ్గు లారీల వలన పెట్రాంచెలక,సామ్య తండా,తుమ్మలచెలక స్టేజి,అంజనేయపాలెం,అందుగులగూడెం,టేకులపల్లి తదితర గ్రామాలలో రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోవడం మూలాన దుమ్ము దూళితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాహనదారులు పాదాచారు లు అనేక అవస్థలు పడుతున్నారని భారతకార్మిక సంఘాల సామాఖ్య (ఐఎఫ్ టియు) రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.దుమ్ము ధూళితో దగ్గు జలుబు అస్తమా ఇంకా ఇతర రకరకాల వ్యాధులతో మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను సింగరేణి విస్మరిస్తుందని అన్నారు.సింగరేణి యాజమాన్యం వస్తున్న దుమ్ము ,దూళి ని ప్రత్యక్షంగా చూసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు .తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టకపోతే ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాకపోకలను అడ్డుకుంటామని ఆయన సింగరేణి యాజమాన్యమును హెచ్చరించారు.

# ఉత్పత్తి సాధనలో సిహెచ్పి ఉద్యోగుల కీలక పాత్ర

*ఇల్లందు, నవంబర్ 25, ప్రజాజ్యోతి:*



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఉత్పత్తి సాధనలో సిహెచ్పి ఉద్యోగులు కీలక పాత్ర వహించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ అన్నారు.సోమవారం సిహెచ్పి లో జియంకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా ఉత్పత్తి సాధించడంలో సిహెచ్పి ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. మన ఏరియా నుండి రైలు మార్గం ద్వారా రవాణా చేస్తున్న బొగ్గును సరైన సమయానికి లోడింగ్ అందించి ఏరియా ముందంజలో నిలుపుటకు కృషి చేస్తున్నారని, ఉద్యోగులు భద్రతపరమైన అన్ని అంశాలను పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు లేకుండా రక్షణ సూత్రాలను పాటిస్తూ పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఉద్యోగి సేఫ్టీ ఆపరేటింగ్, కోడ్ ఆఫ్ ప్రాక్టీస్, లాగ్ అవుట్ ట్యాగ్ అవుట్ సిస్టం పాటిస్తూ పనిచేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో .హెచ్.పి ఇన్చార్జ్ క్రిస్టఫర్, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు,గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి



*ఇల్లందు, నవంబర్ 25, ప్రజాజ్యోతి:*

సింగరేణి వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని ఏరియా జియం జాన్ ఆనంద్ సూచించారు. సోమవారం ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో జియంకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ నందు పనిచేస్తున్న సిబ్బంది అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే వారితో ఆప్యాయంగా మాట్లాడాలని, వారికీ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రోగులకు అందించే వైద్య సేవలలో ఎలాంటి అంతరాయం కలుగకుండా హాస్పిటల్ ను నూతన టెక్నాలజీతో కూడిన పరికరాలు అందించడంతో పాటు సిబ్బంది కొరత లేకుండా 24 గంటలు డాక్టర్ల, సిబ్బంది అందుబాటులో ఉండేలా చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఈనెల ముప్పయిన పదవి విరమణ చేనున్న జియంను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, డా. శారద దేవి, హాస్పిటల్ సిబ్బంది గ్రేస్, సౌభాగ్య వేణి, వార్డు బాయ్ సత్యనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణికి పలువురు పరామర్శ

*ఇల్లందు, నవంబర్ 25, ప్రజాజ్యోతి:*



అనారోగ్య సమస్యతో హైదరాబాద్ లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కోరం లక్ష్మీ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిల్లా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్ బాధవత్ సరోజ, నాయకుడు రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

### ★ బాధితుడికి అండగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్



*టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి :*

మండలంలోని గంగారం గ్రామం పంచాయతీ లోని జోగా ముత్యయ్య గడ్డి ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తి గా కాలిపోయిన ఘటన గంగారం లో చోటుచేసుకున్నది. ఇట్టి బాధితులకు అండగా నేనున్నానని జిల్లా కాంగ్రెస్ నాయకుల కోరం సురేందర్ ముందుకొచ్చి వారికి ఆర్థిక సహాయము,ఇంటిలోని వంట సామాను బాధితులకు సోమవారం జిల్లా నాయకులు కోరం సురేందర్ అందజేశారు. అనంతరం మండలం రెవిన్యూ ఆర్ ఐ తో పంచానమా జరిపించి బాధితులకు ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సాయం అదేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, బానోత్ రవి, ముచ్చ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలు





*టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి :*

ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి ఇద్దరు వ్యక్తులకు గాయాలైన ఘటన మండలంలోని లచ్చగూడెం సమీపంలో జరిగింది. కోయగూడెం నుంచి కిష్టారం వెళ్తున్న క్రమంలో పల్సర్ బైకు అదుపుతప్పి కాలువలో పడడం జరిగింది. పల్సర్ బైకుపై ఉన్న ఇద్దరు వ్యక్తులు వట్టం ప్రదీప్, గుమ్మడి నరేష్ లకు తీవ్రమైన గాయాలైన వారిని ఆ రోడు లో పోతున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ గమనించిన వారికి సహాయక చర్యలు చేశారు. అనంతరం 108 కు, బాధితుల కుటుంబాలకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు.

## ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ




*టేకులపల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి :*

మండలం కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో బేతంపూడి సొసైటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ లక్కినేని సురేందర్ చేతుల మీదగా డిసెంబర్ 09 వ తేదీన జరిగే ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్,సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్,మాజీ సర్పంచ్ రామా నాయక్,మాజీ ఎంపీటీసీలు అప్పారావు,బాల కృష్ణ నాయక్,కిషన్ నాయక్,సత్యనారాయణ,చందర్ నాయక్,రవి నాయక్, శ్యామ్,లచ్చు నాయక్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంగి అలంకరణలో భద్రాద్రి రామయ్య

**భద్రాచలం టౌన్ / నవంబర్ 25(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం స్వామివారు ముత్తంగి అలంకరణలో దర్శనమిచ్చారు. తెల్లవారుజామునే అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్యకల్యాణాన్ని, కార్తీక మాసం సందర్భంగా చిత్రాకుట మండపంలో దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భద్రాచలం పట్టణంలో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీకమాసం సందర్భంగా సోమవారం భక్తులు పవిత్ర గోదావరి నది వద్దకు పెద్ద ఎత్తున చేరుకుని నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం నది ఒడ్డున కార్తీక దీపాలు వెలిగించడంతో పాటు నదిలో దీపాలను మహిళలు వదిలి భక్తిని చాటుకున్నా రు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి అనుబంధ ఆలయమైన శివాలయానికి చేరుకుని అక్కడ స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం కార్తీక దీపాలను ఆలయ ఆవరణలో వెలిగించారు.





**శివాలయంలో వైభవంగా మహా రుద్రాభిషేకం...**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఈఈ రవీంద్రనాథ్, ఏవో భవానీ కృష్ణ, ఏఈవో శ్రావణ్ కుమార్ , ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, అర్చకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అధ్యక్షుడు బిక్షం



**జూలూరుపాడు, నవంబర్ 25 (ప్రజా జ్యోతి )**

జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో సహకార సంఘం ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సంఘం అధ్యక్షుడు చీమలపాడు బిక్షం ప్రారంభించారు, రైతులు సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వచ్చి విక్రయించాలని తెలియజేశారు, విక్రయ కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో ధాన్యానికి తడి లేకుండా చూసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలత్ మంగీలాల్ నాయక్, సంఘం డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, సీఈఓ రెడ్డి, మెంతుల కృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవర్కర్స్ యూనియన్ సహాయకార్యదర్శిగా - శివ కృష్ణ

**జూలూరుపాడు, నవంబర్ 25( ప్రజా జ్యోతి )**



కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన మూడవ జిల్లా మహాసభ లొ పాపకొల్లు గ్రామ పంచాయతీ పెద్దహరిజనవాడకు చెందిన గార్లపాటి శివకృష్ణను (ఏఐటీయుసి )జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకంతో ఉపాధి కోల్పోయి, నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం పై ఉందని డిమాండ్ చేశారు, ఆటో కార్మికుల భృతి, జీవిత బీమా, పెన్షన్, చలానాల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఆటో కార్మికులకు అండగా ఉంటానని నా పైన నమ్మకం ఉండి ఎన్నుకున్న జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

**జూలూరుపాడు, నవంబర్ 25( ప్రజా జ్యోతి )**

వైరా నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిత్రపటానికి సోమవారం జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేసారు హర్షం వ్యక్తం చేసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ, నిమ్మటూరి కనకయ్య, రోకటి రంగారావు, కుదురుపాక సోమయ్య, నిమ్మటూరి ముత్తయ్య, బాదావత్ బాలు, డాక్టర్ శ్రీనివాస చారి, చౌడం నరసింహారావు, నిమ్మటూరి సీతారాములు, అక్కుల నాగరాజు, నిమ్మటూరి శ్రీను, గరిటెపల్లి శ్రీను, యాస ప్రసాద్, సునావత్ కిషన్, లేగల లాలయ్య, నిమ్మటూరి వీరయ్య, ముత్తయ్య మరియు చిన్నలు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి )**

దుమ్ముగూడెం మండలం మహదేవపురంలో గిరిజన సహకార సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి సి సి డివిజనల్ మేనేజర్ బ్రాంచ్ అధికారులు, జిసిసి పాలకవర్గ సభ్యులు, సంబధిత మండల అధికారులు, స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, జి సి సి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ రియాజ్ ను సన్మానించిన కొత్వాల



**పాల్వంచ, నవంబర్ 25, (ప్రజా జ్యోతి ):**

రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్ ను డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు, కొత్తగూడెం పట్టణంలో నూతనంగా నిర్మించిన కేంద్ర గ్రంధాలయం భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా కొత్వాల ఆయనను కలిసి శాలువా, బొకేలతో సన్మానించారు, నూతనంగా గ్రంధాలయం చైర్మన్ అయిన సందర్భంగా ఆయనను కొత్వాల అభినందించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి స్కె సాబీర్ పాషా, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, డిష్ నాగేశ్వరరావు, స్కె బాషా, ప్రొఫెసర్ దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ ఎస్సైగా శివరామకృష్ణ బాధ్యతల స్వీకరణ

**చంద్రుగొండ, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**



చంద్రుగొండ నూతన ఎస్సైగా శివరామ కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రుగొండ ఎస్సైగా పనిచేసిన గంజి స్వప్న డ్యూటీ మీట్ లో భాగంగా జార్ఖండ్ వెళ్ళనున్నారు. అశ్వరావుపేట రెండో ఎస్సైగా పనిచేస్తున్న శివరామ కృష్ణ బదిలీపై చంద్రుగొండ విచ్చేశారు.

## కోర్టు కానిస్టేబుల్ ను అభినందించిన ఎస్పీ

**భద్రాచలం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):**



గంజాయి కేసుల్లో ముద్దాయిలకు శిక్షపడేలా కృషిచేసిన భద్రాచలం కోర్టు కానిస్టేబుల్ వై.సుధీర్ బాబు రాష్ట్ర డీజీపీ చేతులమీదుగా రివార్డు అందుకున్నారు. రివార్డు పొందిన కోర్టు కానిస్టేబుల్ సుధీర్ బాబును జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్రాజ్ సోమవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. విధుల్లో అంకితభావంతో పనిచేయడంతో ఈ గుర్తింపు దక్కిందని, మున్ముందు విధి నిర్వహణలో అంకితభావంతో అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులకు టీ షర్ట్లు పంపిణీ



**బూర్గంపహాడ్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోనీ గిరిజన ఆశ్రమ పాఠశాల నందు చదువుకుంటున్న 150 మంది విద్యార్థులకు కొత్తగూడెం శ్రీనగర్ కాలనీ చెందిన అక్రమ్ హుస్సేన్ ఆర్థిక సహాయంతో బ్యాగ్స్, టీషర్ట్లు సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజవత్ మోహన్ లాల్, ఉపాధ్యాయులు రమేష్, రూప్లా, సీతా రాం, హరి లాల్, శంకర్, పాఠశాల హెల్త్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్న హరిబాబు

**హరిబాబు ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శప్రాయం**



*పాల్వంచ, నవంబర్ 25, (ప్రజాజ్యోతి ):*

సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా లో జరిగిన స్వేరో ఏడవ జాతీయకన్వెన్షన్‌లో భాగంగాభద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన ఏరో సంస్థల అధినేత తాళ్లూరి హరిబాబు ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్నారు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హరి బాబుకు ఉత్తమ వ్యాపారవేత్త పురస్కారాన్ని అందజేశారు,ఈసందర్భంగాజరిగిన కార్యక్రమంలో సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలైన ఎదుర్కొని వెనకడుగు వేయకుండా హరిబాబు అంచలంచెలుగా ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు హరిబాబు తన తెలివితేటలతో అంచలంచెలుగా ఎదుగుతూ నలుగురికి ఉపాధిని చూపిస్తూ మేము ఎవరికీ తక్కువ కాదు అని నిజం చేశారు ఒక స్వేరోగా హరిబాబు ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు,ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ తో తన వ్యాపారాన్ని ప్రారంభించి నేడు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నర్సింగ్ కళాశాలకు అనుమతిని తీసుకొచ్చి తన సొంత ఊరైన పాల్వంచలో నర్సింగ్ కళాశాల ప్రారంభించడం సంతోషిదాయకమని కొనియాడారు హరిబాబు మాట్లాడుతూ మొక్కవోని ధైర్యం వెనకడుగు వేయని పట్టుదల ఉంటే ఈ ప్రపంచంలో మనకు అసాధ్యం అంటూ ఏమీ లేదు,ఉత్తమ వ్యాపారవేత్తగా చాలా ఆనందంగా ఉందని నన్ను అనుక్షణం ప్రోత్సహిస్తూ తమ విలువైన సలహాలు సూచనలు అందిస్తూసహకరించినసుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాకు ఆదర్శంగా నిలిచారని అన్నారు ఈ అవార్డు అందుకోవడానికి సహకరించిన నా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలి

**రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి, మద్దతు ధర పొందాలని డిసిఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కె ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**





*పాల్వంచ(రూరల్),నవంబర్25, (ప్రజాజ్యోతి ):*

పాల్వంచ మండలం పరిధిలోని సంగం గ్రామంలో పాల్వంచ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని డిసిఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తో కలిసి కూనంనేని ప్రారంభించారు,ఈ సందర్భంగా కొత్వాల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులు దళారుల మాయ మాటలు నమ్మి,వారికి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దాన్నారు,ప్రభుత్వం సన్నరకం ధాన్యంపై క్వింటాలుకు రూపాయలు 500 బోనస్ ఇస్తున్నదని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూనంనేని అన్నారు,ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, డి సి ఓ ఖుర్షిద్, ఎంఆర్ఓ వివేక్,సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,ఇంచార్జి నారాయణ, వ్యవసాయ శాఖాధికారి శంబో శంకర్, పిఆర్ డిఈ రామకృష్ణ,సొసైటీడైరెక్టర్లుబుడగంరామమోహనరావు,కనగాలనారాయణ,చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు,భూక్యా కిషన్,సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం,పూర్ణచందర్ రావు, కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు,వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో కార్తీక శోభ

**–స్వామివారికి వైభవంగా మహారుద్రాభిషేకం**

*భద్రాచలం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం పవిత్రగోదావరి నదీతీరాన భక్తజనం పోటెత్తారు. భద్రాచలం పట్టణంలో కార్తీకశోభ సంతరించుకుంది. కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పవిత్ర గోదావరి నదివద్దకు పెద్ద ఎత్తున చేరుకుని నదిలో పుణ్యస్థానాలు ఆచరించారు. అనంతరం నది ఒడ్డున కార్తీక దీపాలు వెలిగించడంతో పాటు నదిలో కార్తీక దీపాలను మహిళలు వదిలి భక్తిని చాటుకున్నారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి అనుబంధ ఆలయమైన శివాలయానికి చేరుకుని అక్కడ స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం కార్తీక దీపాలను ఆలయ ఆవరణలో వెలిగించారు.



**శివాలయంలో వైభవంగా మహారుద్రాభిషేకం...**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి అనుబంధ ఆలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి(శివాలయం) ఆలయంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆలయంలో స్వామివారికి మహారుద్రాభిషేకం నిర్వహించారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. అనంతరం శివాలయం ముందు గోదావరి నదికి ప్రత్యేక హారతిని అర్చకులు చూపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, ఈఈ రవీంద్రనాథ్, ఏవో భవానీ కృష్ణ. ఏఈవో శ్రావణ్ కుమార్, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, అర్చకులు పాల్గొన్నారు.



# సిమెంట్ బల్లలు వితరణ

**తోటమళ్ళ బాలమ్మ జ్ఞాపకార్థం అందజేత**



*భద్రాచలం టౌన్,నవంబర్ 25(ప్రజాజ్యోతి )*

మదర్ థెరిస్సా విద్యాసంస్థల అధినేత తోటమళ్ల బిక్షం సతీమణి తోటమళ్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసారు .సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవో గన్యానాయక్,భద్రాచలం కార్యాలయంలో తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్ లకు చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ నాయక్ ఈ బల్లలను అందజేశారు ,అదేవిధంగా స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ,రామాలయం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని పల్లెపకృతి వనంలలో ఏర్పాటు చేసినట్లు రంజిత్ తెలిపారు . ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తుదారులు ,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు ,పార్క్ కు వచ్చే వాకర్స్ ,ఏరియా హాస్పిటల్ కు వచ్చే రోగులు ,వారి బంధువులు కూర్చునేందుకు సౌకర్యార్థం మదర్ థెరిస్సా విద్యాసంస్థల చైర్మన్ తోటమళ్ల బిక్షం సతీమణి తోటమళ్ల బాలమ్మ జ్ఞాపకార్థం సిమెంట్ బల్లలను వితరణ చేసినట్లు తెలిపారు.

# 4న జరిగే ఎన్ఏఎస్ ను విజయవంతం చేయాలి




*భద్రాచలం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):*

డిసెంబర్ 4న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న రాష్ట్రీయ సర్వేక్షన్–2024 ఎస్ఏఎస్ విజయవంతం చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలంలో జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి ఎంఈవో తోటమళ్ల రమతో కలిసి మాట్లాడారు. రాష్ట్రీయ సర్వేక్షన్ 2024లో భాగంగా ఎన్నిక చేసిన ఉపాధ్యాయుల కు స్థానిక ఉపాధ్యాయ విద్యాకళాశాలల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు ఫీల్డ్ ఇన్విస్టిగేటర్లుగా నిర్వహించిన బాధ్యతలు పరిరక్షించేలా పిల్లల ఎన్నిక, సెక్షన్ ఎంపిక చేసుకునేలా ఓఎంఆర్ ఆధారంగా పరీక్ష నిర్వహించి వాటిని ఎలా జిల్లా కార్యాలయానికి అందించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే నిర్వహిస్తుందని, ఇందులో ఎలాంటి రాగద్వేషాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా విద్యార్థుల అసలైన సామర్ధ్యాలను వెలికితీసేలా ఈ సర్వే నిర్వహించే బాధ్యత ఛాత్రోపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వైకేడీ భవానీ, జిల్లా స్థాయి మాస్టర్నర్ ప్రభుసింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'సాగు భూములకు పంట బోర్లు సౌకర్యం కల్పించాలి'

*భద్రాచలం, నవంబర్ 25(ప్రజాజ్యోతి )*

నీటి సౌకర్యం లేని సాగు భూములకు పంట బోర్లు త్రీ ఫేస్ కరెంట్ సౌకర్యం అందించాలని ఆదివాసీ నాయకుడు సోందె మల్లు దొర ఐ టి డి ఎ పీఓ డేవిడ్ రాజ్ కి వినతిపత్రం అందజేశారు. అయన మాట్లాడుతూ దుమ్ముగూడెం(ఎం ) అచ్యుతాపురంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివాసి నాయకుల సమస్యలగురించి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఐటీడీఏ పీఓ హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.



# మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

–మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్



**భద్రాచలం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):**

డిసెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలంలో బూర్గంపహాడ్, అశ్వాపురం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాల నాయకులతో ఏర్పాటుచేసినపట్టణకమిటీసమావేశంలోఆయనమాట్లాడారు.ప్రతి మండలంలో బహిరంగ సభకు వందలాదిగా మాలలను తరలించాలని, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, అంబేద్కర్ అభిమానులందరూ కలిసికట్టుగా సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, వెంకటరమణ, దేవరాజ్, రాజ్ కుమార్ , పౌల్ రాజ్ పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు





**ఇల్లందు టౌన్, నవంబర్ 25, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని సెయింట్ జాన్స్ మైన్ చర్చ్ లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలకు స్కిట్స్ పంపిణి చేశారు. అదేవిదంగా విద్యార్థుల డ్యాన్స్ లు చూపరులను ఆకట్టుకున్నాయి. చైర్మన్ అయ్య గారు జాన్ బాబు, వీరమణి, సెక్రటరీ ఏసురత్నం,సండే స్కూల్ టీచర్ ప్రభాకర్,యూత్ క్రాంతి యస్ పి, ప్రిన్స్, ప్రణీత్,నవీన్, పాశం రోహిత్, సుమధుర్, రతన్ జయబాబు, ప్రతాప్, కమిటీ సభ్యులు, సంఘస్తులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిజాయితీ గుర్తింపునిస్తుంది

### నిందితులకు త్వరగా శిక్ష పడే విధంగా కృషి చేశారు

### రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డులు అందుకున్న అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**టేకులపల్లి, నవంబర్25, ప్రజాజ్యోతి:**

పోలీస్ శాఖలో వీధి నిర్వహణలో నిజాయితీగా డ్యూటీ చేసిన అధికారులకు గుర్తింపు నిస్తుంది. భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసు ల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ ,కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు ఇటీవల రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు.రివార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ భద్రాచలం పోలీస్ స్టేషన్లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ ,కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లను సోమవారం జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ, నిబద్ధతతో పోలీస్ శాఖలో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

**బుర్గంపాడు / నవంబర్ 25 ( ప్రజాజ్యోతి ):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ పరిధిలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు,పాల్వంచ డిఎస్పి సతీష్ సిఐ వినయ్ కుమారుల సారథ్యంలో సారపాక పల్లె పకృతి వనం దగ్గర బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అనుమానస్పదంగా ఉన్న ఒక కారు ఆపి తనిఖీ చేయగా అందులో అక్రమంగా నిషేధిత గంజాయి ఉందని గమనించి కారుని నలుగురు గంజాయి సరఫరా చేస్తున్న వారిని స్వాధీన పరచుకొని బూర్గంపాడు పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం ఆ నలుగురు నిందితులను విచారణ తర్వాత రిమాండ్ కి తరలించటం జరిగిందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితుల వివరాలు : కారు డ్రైవర్ & ఓనర్ అయిన శ్యామల్ సర్కార్ @ శ్యాంబాయి S/o కహగం సర్కార్ ,వయస్సు : 36 సంవత్సరాలు , మరో ముగ్గురు 2) దీవన్ సింగ్ కుస్వ S/o కళ్యాణ్ సింగ్ కుస్వ , 22 సంవత్సరాలు , 3) మున్ని కుస్వ S/o కమల్ సింగ్ కుస్వ , 28 సంవత్సరాలు 4)రాజిపాల్ కుస్వ S/o కేదార్ కుస్వ , 23 సంవత్సరాలు వీరి వద్ద నుండి 15.300 Kgల గంజాయి విలువ సుమారుగా Rs: 3,82,500/- రూపాయల విలువ గలది , హోండా సిటీ కారు నెంబర్ AP09BG8155 గలది, 5 సెల్ ఫోన్స్ లు స్వాదీన పరచుకొని నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న ఎస్ఐ రాజేష్ , పోలీస్ సిబ్బందిని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్ కుమార్, బూర్గంపాడు ఎస్ఐ రాజేష్, అదనపు ఎస్ఐ ఇస్నపల్లి నాగబిక్షం ఏ ఎస్ ఐ సత్యం , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక వనభోజనాలు





(మొదటి పేజీ తరువాయి... )

ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు. సామాజిక సేవా రంగాల్లో కొత్తగూడెం కమ్మ కులస్తులు అగ్రస్థానంలో నిలిచి అందరి కి ఆదర్శంగా ఉండాలన్నారు.పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగానిర్వహిస్తున్నామని,ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న కొత్తగూడెం కమ్మ సేవ సమితి అభినందనీయమన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతల నుంచి కమ్మకులస్థులు గ్రామాలలోని కమ్మ కుటుంబ సభ్యులతో భారీగా తరలివచ్చారు. పూజా పాటు కార్యక్రమాలతో మహిళలకు,చిన్నపిల్లలకు,యువతకు ఆటపాటలు ఈ కార్యక్రమాలతో సాంస్కృతిక,



మిమిక్రీ రమేష్ కార్యక్రమం, ప్రదర్శనలతో వనభోజన మహోత్సవం దిగ్విజయంగా కొనసాగిచారు.తన మన బేధం లేకుండా కమ్మ కులంలో రాజకీయలను మనం దూరంగా పెట్టి ఐక్యత పెంచుకోవాలి అని వారు అన్నారు. రాజకీయం కేవలం ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయంలో వున్నాను. మేము ఇంత వరుకు తప్పు చేయలేదు.ఈ రాజకీయం జీవితంలో చేయము, కమ్మ జాతి చెడు పేరు తెము అని ఈ సభ ముఖం తెలిపారు. ఈ జీవితం నిప్పు లాంటి జీవితం ప్రాణం మైన తీసుకుంటా కానీ కమ్మ జాతి కి చెడు తెము అని వారు తెలిపారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ మొట్ట మొదట విలేకర్ ను నా ప్రస్థానం మొదలయింది అని తెలిపారు.45 వ సంత్సరాల రాజకీయం నాగమ్యం నడుస్తుంది అప్పడి నుండి ఇప్పటి వరకు మన కమ్మ కులస్తులు గురించి కమ్మ అంటే అమ్మ గుర్తు వస్తుంది అని అన్నారు. కమ్మకులం అంటే వ్యవసాయం అని చెప్పుకుంటారు అని అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి ఇప్పటి వరకు అభివృద్ధి చేసుకుంటూ వస్తూన్న నాయకులు మన వారు అని అన్నారు. మన కమ్మ కుల యొక్క కుటుంబ చూసి వేరే వారు తెలుసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం కుల పెద్దలు భద్రాచలం కమ్మ అధ్యక్షులు, ఇల్లందు డి వెంకటేశ్వర్ల, కోనేరు పూర్ణచంధర్, రాష్ట్ర కమ్మ కార్యదర్శితదితరులు కమ్మకులస్తులు పాలుగోన్నారు.